

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 28 నవంబర్ 2024 12 పేజీలు


# వణికిస్తున్న చలి భయం గుప్పిట్లో గ్రామాలు





- మండలంలో తగ్గుతున్న ఉష్ణోగ్రతలు
- ముందస్తుగా చలి తీవ్రత
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతూ ఉండడంతో, పల్లెల్లో చలి తీవ్రత పెరిగి వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ ఏడాది నవంబర్ చివరి వారంలోనే చలి తీవ్రత పెరగడంతో ప్రజలు బిక్కుబిక్కుమం టున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఇటీవల గత వారం రోజుల నుండి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. వారంరోజులుగా పగలు కూడా చలి గాలులు వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రతతో మండల వాసులు గజగజ వణికిపోతున్నారు. యువత సైతం చలికి వణికిపోతున్నారు.

2లో

### పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్‌లపై
## ప్రత్యేక దృష్టి సారించాలి

- భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష



సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో

### గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు
## ప్రభుత్వం అండ

- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య గంగాధర

గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వము అండగా ఉంటుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సందరగిరి రమేష్ కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం ప్రొసీడింగ్ పత్రం శనివారం (మిగతా 2లో)



### పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో
## ప్రధాని మోదీతో సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



## రాజన్న, హుండీ ఆదాయం లెక్కింపు

సూర్య వేములవాడ 2లో





# వణికిస్తున్న చలి.. భయం గుప్పిట్లో గ్రామాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

మొన్నటి వరకు అధిక ఉష్ణోగ్రతలు ఉండగా వారం రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరోవైపు మంచు కమ్మేస్తోంది రాత్రి 10 గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు మంచు దట్టంగా కురుస్తుంది. మంచు కారణంగా వాహన చోదకులు ప్రయాణానికి ఇబ్బందులు ఎదుర్కొని ప్రమాదాలకు గురవుతున్నారు. చలికి భయపడి సాయంత్రం ఐదు గంటల నుంచి ఉదయం ఎనిమిది గంటల వరకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు.రైతులు పొలం పనులకు వెళ్ళడానికి సైతం వెనుకాడుతున్నారు. గ్రావ వాలలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు కట్టెలు వినియోగించి మంటలు కాస్తున్నారు. మరికొందరు ఉన్ని స్వెటర్లు ధరిస్తూ చలి తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు.

**- వృద్ధులకు, చిన్న పిల్లలకు ఇబ్బందులు.**

ఉష్ణోగ్రతలు తగ్గడంతో వృద్ధులు చిన్నారులు వ్యాధుల బారినపడి ఆస్పత్రి పాలవుతున్నారు. జలుబు దగ్గు గొంతునొప్పి జ్వరం సమస్యలు పెరిగి పోతున్నాయి. మధుమేహం, థైరాయిడ్ ఉన్న వారికి ఇది పరీక్ష కాలమేనని జాగ్రత్తగా ఉండాలని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఏడాది కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. వృద్ధులు, పిల్లలు ఇళ్ల నుంచి బయటకు వెళ్ళవద్దన్నారు.

**తీసుకోవలసిన జాగ్రత్తలు.**

వైద్యులు సూచించే జాగ్రత్తలు తీసుకోవాలి. విటమిన్ ఈ సమృద్ధిగా ఉండే ఆహారాలను తీసుకోవడం ద్వారా చర్మం మృధు వుగా కాంతి వంతంగా ఉంటుంది. రాత్రి పూట అవసరం లేనపుడు బయటకు వెళ్లడం మంచిది కాదు. హైపోథెర్మియా వచ్చే ప్రమాదా లు ఉంటాయి. చలి పెరుగుతుండటంతో చలి జ్వరం, దగ్గు జలుబు లాంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా చిన్న పిల్లలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. పెద్దలు ప్రత్యేకంగా వృద్ధులు, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు చలి నుంచి రక్షణ పొందేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి.

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధా న్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశా లపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ హాజర య్యారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూసేకరణ విష యమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్– 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయాలు 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. సన్న వడ్లు ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని అన్నారు.

### 84% చెల్లింపులు పూర్తి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ధాన్యం కొనుగోలు గురించి మంత్రికి వివరించారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు 53,512 మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 1,23,208 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,76,720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సుమారు 345 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. మొత్తంగా 84 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, త్వరలోనే మిగతావి చెల్లిస్తామని అన్నారు. సన్న రకాల రైతులకు 11.18 కోట్ల రూపాయల బోనస్ చెల్లించామని తెలిపారు. గత మూడు రోజుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ మొత్తంలో సన్నవడ్లు వస్తున్నాయని, నూరు శాతం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాగ్యలక్ష్మి, డిఆర్డిఓ శ్రీధర్ హాజరయ్యారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

## -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**

నిరుపేదలైన విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో పెడుతున్న నాసి రకం, నాణ్యత లేని భోజనం వారి పాలిట శాపంగా మారిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన అమలును ఆయన సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, క్రీడాకారులు చింత శ్రీనివాస్ లు పరిశీలించారు. అన్నం ముద్ద... ముద్దగా తినలేనంత పరిస్థితిలో ఉందని, చారు నాసి రకంగా ఉందని వారన్నారు. అనంతరం బండ శ్రీనివాస్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని అన్నారు. గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలా మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని కూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడం లేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.



# గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

(మొదటి పేజి తరువాయి)

అందజేసి మాట్లాడారు. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి గుండెపోటుతో మరణించడంతో మృతుని కుటుంబం పేదరికం అయినందున స్థానిక నాయకులు వీరి కుటుంబ పరిస్థితిని దృష్టికి తీసుకురావడం అభినందనీయం అన్నారు. కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 5 పరిహారం మంజూరు చేయించిన్నట్లు తెలిపారు.ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి, అనివార్య కారణాలతో అక్కడే మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నారై పాలసీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాదిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పురుమల్ల మనోహర్, దొమకొండ మహేష్,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, సురేష్, కార్తిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం ఎస్పీఎఫ్, హోమ్ సిబ్బంది భద్రత మధ్య లెక్కింపును నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూ.1 కోటి 50లక్షల 24 వేల 507, బంగారం 170 గ్రాముల, వెండి 9 కిలోల 800 గ్రాములు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి, ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ హుండీ లెక్కింపులో శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన తరలించాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేసి త్వరితగతిన తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని, 100% కొనుగోలు ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలి

### - ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అర్హులకు నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ అందించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. పీఎం విశ్వకర్మ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఎంపీడీఓలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్, డిక్లరేషన్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు ఇతర వివరాల ప్రింట్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జీఎం ఇండస్ట్రీస్ కు పంపించాలని ఆదేశించారు. దరఖాస్తుల స్క్రూటినీ, ఇతర అంశాలు ఆన్లైన్ లో నమోదు చేసే విషయమై ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ఆయా శాఖల అధికారులను సంప్రదించాలని సూచించారు.



**- మండలాలు, మున్సిపాలిటీల వారీగా దరఖాస్తులు**

సిరిసిల్ల మున్సిపాలిటీలో 101, వేములవాడ మున్సిపాలిటీ లో 72, బోయినపల్లి మండలంలో 178, చందుర్తి మండలంలో 232, ఇల్లంతకుంట మండలంలో 667, గంభీరావుపేట మండలంలో 185, కోనరావుపేట మండలంలో 347, ముస్తాబాద్ మండలంలో 166, రుద్రంగి మండలంలో 61, తంగళ్లపల్లి మండలంలో 372, వీర్నపల్లి మండలంలో 168, వేములవాడ రూరల్ మండలం 38, వేములవాడ అర్బన్ మండలం 237, ఎల్లారెడ్డిపేట మండలం నుంచి 274 దరఖాస్తులు ఆన్లైన్ అయ్యాయి. ఈ సమావేశంలో డీఆర్డీఓ శేషాద్రి, ఇండస్ట్రీస్ ఏడీ భారతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అన్వేష్, ఎల్డీఎం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో... చలి...!!జనం గజ గజ...!!



**సూర్య గంభీరావుపేట**

గత మూడు నాలుగు రోజులుగా భారీగా రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరుగుతుంది. ఇళ్ల నుంచి ఉదయం సాయంత్రం బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. వృద్ధులు చిన్నపిల్లలు వ్యాధి గస్థులు చలితో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడే చలి ఇంత తీవ్రత ఉంటే రెండు నెలల్లో ఎలా ఉంటుందని భయంతో గురవుతున్నారు. రాత్రి6 గంటల నుంచి ఉదయం 10:00 వరకు చలి చల్లటి ఈదురుగాలని వీస్తున్నాయి. కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలకు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగిందని మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత అధికంగా ఉంటుందని తప్పనిసరి అయితే తప్ప ఇల్ల నుంచి బయటకు రావాలని బయటకు వచ్చే ముందు చలి బారిన పడకుండా స్వేటర్లు మంకీ క్యాపులుచలి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

**-వాకింగ్ వెళ్లేవారు జాగ్రత్త**

ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో మైదానాలకు వెళ్లే వాకర్స్ విద్యార్థులు ఇతర పనులు చేసుకుని జీవించేవారు చలి తీవ్రతను తట్టుకునేందుకు స్వెటర్లు తలకు క్యాపులు రుమాల్లు మహిళలు చున్నీలను ధరిస్తున్నారు. ఉదయం 10:00 వరకు కూడా రోడ్లపై ఎవరూ రావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరుబయట మంటలతో చలి కాచుకుంటూ చలి నుంచి ఉపశమనం పొందుతున్నారు. సంక్రాంతి వరకు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలుంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెపుతుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## హెచ్ ఎం మల్లేశం సేవలు చిరస్మరణీయం

### - జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్

**సూర్య. ఇల్లంతకుంట**

మండలంలోని జవారిపేట ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం అర్కుటి మల్లేశం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు ఆట పాటల పోటిలతత్వంలో ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేశాడని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కొనియాడారు. బుధవారం జవారిపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో బదిలీ వీడ్కోలు ఆత్మీయ సన్మాన సభ సమావేశాన్ని నిర్వహించారు. గత 12 ఏళ్లుగా పాఠశాల లో హెచ్ ఎంగా పని చేసిన మల్లేశం ఇటీవల మండలంలోని ఆరెపల్లే గ్రామానికి బదిలీపై వెళ్లారు. జవారిపేట గ్రామస్థులు,బదిలీపై వచ్చిన హెచ్ ఎం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్‌ల ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డిఇఓ మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీ అవడం సహజమని, ఉద్యోగిగా పని చేసిన సేవలను గుర్తింపు పొందడం గొప్ప వరమని, ఆ వరం పొందిన వారిలో మల్లేశం చిరస్మనీయంగా నిలిచినట్లు అనిపిస్తోందన్నారు.అనంతరం మల్లేశంను డిఇఓ, శాలువ కప్పి సన్మానించి వీడ్కోలు పలికారు.అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ గద్దం జ్యోతి,మాజీ ఎంపిపి గుడిసె ఐలయ్య యాదవ్,మాజీ సర్పంచులు అన్నాడి కరుణ రవీందర్ రెడ్డి, పల్లే శ్రీలత రాజాశేఖర్,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎం పావని, బిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్,ఎస్ టి యూ జిల్లా బాధ్యులు సదానందం, డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూంకుంట నరేందర్ రెడ్డి, విశ్రాంత ఎంఇఓ బాల నాగాచారి,సిఆర్పీ మల్లేశం, మాజీ వార్డు సభ్యులు జెట్టి మల్లేశం, తూముల శేఖర్,ముత్యం బాల గౌడ్,కిరణ్, అన్నాడి మహేందర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, ముస్కు రాజిరెడ్డి,మంకాల బాబు,యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్ట్ ప్రజాస్వామికం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని గురుకులల్లో వరుస ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నయని వారి ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణం లో శాంతియుతంగా ధర్నా,ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు సిద్ధమవుతున్న మమ్మల్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.అరెస్ట్ అయినా వారిలో కంచర్ల రవి గౌడ్,మట్టి శ్రీనివాస్,ముద్దం అనిల్, దేవరాజ్‌లు ఉన్నారు.

## కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కేటీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని వీర్నపల్లి కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ కలెక్టర్ను పట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తగా అభివర్ణించడం దురదృష్టకరమని వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత 10 ఏళ్ల నుంచి అధికారులందరూ మీ వద్ద పనిచేసిన వారే అన్నారు. కలెక్టర్ల మీద, పోలీసుల మీద విరుచుకు పడడం సమంజసం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాంతయ్య, దేశరాజు కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, జనార్ధన్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సమావేశం వేదికకు భూమిపూజ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించనున్న సమావేశవేదికకు బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎం వినోద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బత్తుల మంజుల, కోనరావుపేట ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవరాజ్, నాయకులు శ్రీనివాసరెడ్డి లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన డిఈఓ

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ బుధవారం మల్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులలో ప్రశ్నలు వేసి సమాదానాలు రాబట్టడం జరిగింది. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ జిపిఏ సాధించుటకు తగు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గంగ, విజయ, చంద్రం మొదలగు వారు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ట్రైనీ ఐఏఎస్‌ల బృందం బుధవారం సందర్శించారు. కళాశాలలో ప్రయోగశాల తరగతి గదులను పరిశీలించి విద్యార్థిని విద్యార్థులతో ముచ్చటించారు.భవిష్యత్తుకు సలహాలు సూచనలు అందించారు. ఇంగ్లీష్ కంప్యూటర్‌తో పాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలని కళాశాలలో జరిగే జాబ్ మేళాల గురించిఅడిగి తెలుసుకున్నారు. ట్రైనీ ఐఏఎస్‌లు ప్రాచీ కుమాట్, శివం ప్రకాష్, ఉత్సవ్ ప్రసార్, అక్షత్ జైన్, మౌనిక నారాయన్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ ఆంజనేయులు, శ్రవణ్ కుమార్, వాణి, ఆది విష్ణు, బిక్షమయ్య, మనోహర్, కృష్ణ ప్రసాద్, శైలజ, దీపిక, భార్గవి, రాములు, మహేష్, జగన్నాథం, శ్రీనివాన్, లక్ష్మీ, లావణ్య, నదీముద్దీన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన యువకుడు రోడ్డు ప్రమాదంలో గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఈసనపల్లి అనీశ్ (18) ఈ నెల 7న ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఈ క్రమంలో అడవి పదిరే వడ్డెర కాలనీ వద్ద వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్నాడు. తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు.

## ఎగువ మానేరులో గల్లంతయిన మృతదేహం లభ్యం

**సూర్య గంభీరావుపేట**



ఎగువ మానేరు జలాశయంలో మంగళవారం గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమయింది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం వేల్పుగొండ గ్రామానికి చెందిన నందిగారి భరత్ కుమార్ (32)కు 11 నెలల క్రితం పెళ్లి అయింది. అనారోగ్య కారణాలతో మానసికంగా మనోవేదనకు గురై తరచూ బాధపడుతుండేవాడని అప్పులు అనారోగ్య కారణాలతో మంగళవారం ఎగువ మానేరు జలాశయంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 28 నవంబర్ 2024 4


# ప్రభుత్వ ఆసుపత్రిని పట్టించుకోని ప్రభుత్వం

**- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య మెట్‌పల్లి:-**

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రభుత్వం చిన్న చూపు చూపిస్తుందని ఆసుపత్రులలో వసతులు కల్పించాలని పెండింగ్ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని అసెంబ్లీలో కోరినప్పటికీ స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో సదుపాయాల పై అందిస్తున్న వైద్యం పై రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందించే



ఆహారాన్ని, ఆసుపత్రి పరిసరాలను, మెడికల్ లో మందుల వివరాలను, ఆసుపత్రి రికార్డులను, ఆసుపత్రి నూతన భవన సదుపాయాన్ని పరిశీలించారు. రోగులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని ఆసుపత్రి సూపర్డెంట్ తో పాటు వైద్యులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని పరిశీలించి. ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ స్పందించడం లేదని నిర్లక్ష్య వైఖరిని వీడి ఆసుపత్రి నూతన భవనాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని తాగిన ప్రభుత్వాన్ని కోరారు.

# డిసెంబర్ 9లోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోండి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

**సూర్య జగిత్యాల**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ప్రభుత్వం డిసెంబర్ 9 వరకు గడువు పొడిగించినందున ఓటు హక్కు నమోదు చేసుకోని వారు బిసి సంక్షేమ సంఘం నాయకులను కలవాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టబద్రులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి మరో 13 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. పట్టబద్రులు, ఓటు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా పట్ట బద్రులను కోరారు, అప్లికేషన్ తో పాటు వారి ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులు బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు అందజేస్తే ఆన్ లైన్లో నమోదు చేసి, సర్టిఫికెట్లు సబ్మిట్ చేస్తారని ముసిపట్లలక్ష్మినారాయణ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టభద్రులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ,మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ

**సూర్య జగిత్యాల**




తేజ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించారు. బాలవికాస ముక్త్ భారత్ బాల్య వివాహాల నుండి విముక్తికి సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రకారంగా బాల్య వివాహాల నివారణ, రక్షణ, నేర పరిశోధన కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమే కాకుండా మహిళల హక్కులను, బాలల రక్షణ పై దృష్టి పెట్టె ఎన్జీవో లతో భాగస్వామ్యం అవసరమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కావున బాల్యవివాహాల రహిత గ్రామాల సృష్టి కృషి కొరకు వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి బాల్యవి వాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతిరెడ్డి, జగన్మోహన్ రెడ్డి, తేజస్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అటుకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమల తిరుపతి దేవస్థానం నుండి లక్ష్మణ్ కుమార్ చొరవతో ఎల్లమ్మ గుడికి పది లక్షల ప్రొసీడింగ్ మంజూరు

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామ చెందిన ఎల్లమ్మ గుడికి ,ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 10 లక్షల రూపాయల ప్రొజెడింగు మంజూరు చేయగా విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు, గౌడ సంఘానికి ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిసిసి అధికార ప్రతినిధి శైలేందర్ రెడ్డి ప్రొసీడింగ్ అందజేశారు.

# కన్నతల్లిని స్మశానంలో వదిలేసిన కసాయి కొడుకులు

**- సఖీ కేంద్రానికి తరలించిన అధికారులు**

**సూర్య జగిత్యాల**



కన్నతల్లిని పోషించడం భారంగా భావించిన కొడుకులు బ్రతికుండగానే స్మశాన వాటికలో వదిలిపెట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. జగిత్యాల పట్టణానికి చెందిన ర్జాజవ్వకు నలుగురు కొడ ుకులు కాగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో, వయోభారంతో బాధపడుతుంది. ఇటీవల పెన్షన్ డబ్బుల కోసం తల్లిని ఓ కుమారుడు చితకబాదగా రాజవ్వ కాలు విరిగింది. విరిగిన కాలు,అచేతన స్థితిలో ఉన్న రాజవ్వను జగిత్యాల శివారు మోతె స్మశానవాటికలో వదిలి వెళ్లారు. గత ఎనిమిది రోజులుగా స్మశాన వాటికలోనే వృద్ధురాలు రాజవ్వ నివసిస్తుంది. స్థానికులు సంక్షేమశాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా బుధవారం రాజవ్వను ఆస్పత్రికి తరలి ంచి చికిత్స అనంతరం సఖీ కేంద్రానికి తరలించారు. ఈ సందర్భంగా సంక్షేమ శాఖ అధికారి నరేష్ మాట్లాడుతూ ఈ సంఘటనపై వయోవృద్ధుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు

# పొలస్తేశ్వర దేవాలయంలో మున్సిపల్ చైర్పర్సన్ పూజలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో గల పొలస్తేశ్వర దేవాలయంలో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి వారి ప్రసాదం శేషావస్త్రం ఆలయ అందించి సత్కరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోనే అయ్యప్ప దీక్ష పరులకు, భక్తులకు మున్సిపల్ చైర్ పర్సన్ భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితులున్నారు.

# సర్వేకు సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు

**- కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**సూర్య మెట్‌పల్లి:-**



రాష్ట్రంలో జరిగిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు పేర్కొన్నారు. బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఏ ప్రభుత్వ ము చేపట్టని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే చేపట్టిందని తెలిపారు. ఈ సర్వే ద్వారా ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ఎంతో సులభతరం కానుందని అన్నారు. గత ప్రభుత్వం కేవలం తమకు నచ్చిన వారికే, మెచ్చిన వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని గత ప్రభుత్వం చేసిన తప్పులను తాము చేయకుండా అర్హులైన ప్రజలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. యువనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇతర పార్టీ నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలు ప్రజలు పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని తెలిపారు. ఇతర పార్టీ నాయకులు అనవసర విమర్శలు, తప్పుడు ప్రచారాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం తమతో కలిసి పనిచేయాలని హితువు పలికారు.

# బలహీనవర్గాలకు ఉచిత న్యాయసహాయం

**- జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ కే.ప్రసాద్.**

**సూర్య జగిత్యాల**




సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయసహాయాన్ని అందించడానికి లీగల్ సర్వేసెస్ ఉంటుందని జిల్లా లీగల్ సర్వేసెస్ అథారిటీ సెక్రటరీ కే.ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సఖీ కేంద్రంలో న్యాయ చట్టాలపై, సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ కే.ప్రసాద్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలు,లోక్ అదాలత్,బాల్యవివాహాల నిషేధం,సైబర్ క్రైం నేరాలు ,తదితర వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి.నరేశ్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు,సఖీ కమిటీ గౌరవ సలహాదారు హరి ఆశోక్ కుమార్, సఖీ సీఈఓ అటుకుల జాన్సన్,సఖీ అడ్మిన్ లావణ్య, సఖీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న జనగామ జిల్లా ప్రిన్సిపల్ జడ్జి డి.రవీందర్ శర్మ

**సూర్య మల్యాల..**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని జనగామ జిల్లా ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి డి రవీందర్ శర్మ కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలోఆలయ సూపరింటెండెంట్ గుండి హరిహర నాథ్ చెక్కిళ్ళ అశోక్ ఏ ఎస్ ఐ రమణారెడ్డి పాల్గొన్నారు.




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 28 నవంబర్ 2024


# మహిళా ఉద్యోగులు పదోన్నతులు పొందండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు పదోన్నతులు పొందాలని రామగుండం-3 ఏరియా ఎస్వోటు జియం గుంజపడుగు రఘుపతి అన్నారు. రామగుండం-3 ఏరియా ఓసీపీ-1 ఉపరితల గనిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులకు సర్ఫేస్‌లో గల 16 డిజిగ్నేషన్ల ఉద్యోగాల గురించి వివరిస్తూ కమిటీ కన్వీనర్, ఎస్వోటు జీఎం గుంజపడుగు రఘుపతి ఆధ్వర్యంలో బుధవారం ఓసీపీ-1 ఉపరితల గని సమావేశ మందిరం నందు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్‌కు మొత్తం 22 మంది మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరైనారు. కమిటీ సభ్యులు 16 డిజిగినేషన్స్‌లలో గల పని విధానం గురించి క్షుణ్ణంగా వివరించారు. మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న 16 డిజిగినేషన్స్ లలో మహిళా ఉద్యోగులకు తగిన శిక్షణ అందించి, సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని, కావున మహిళ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిజిగినేషన్స్‌లోకి మారడం వలన పదోన్నతులు, ఆర్థిక లబ్ధి పొందవచ్చునని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్, ఐఈడీ డిజిఎం కాలెపు చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శ నం, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్ పాల్గొన్నారు.

## తప్పులుంటే సరిచేసి డాటా ఎంట్రీ చేయాలి

**- ఆర్డీవో గంగయ్య**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



సామాజిక సమగ్ర ఇంటింటి కుల గణన కుటుంబ సర్వేలో ఏమైనా తప్పులుంటే సరిచేసి డాటా ఎంట్రీ చేయాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సూచించారు. కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరుగు తున్న సామాజిక సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే డాటా ఎంట్రీ పను లను పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య బుధవారం పరిశీలించారు. అనంతరం తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గంగయ్య మాట్లాడుతూ మండలంలో ఆయా గ్రామాల్లో చేపట్టిన సర్వేను మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వే డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియ చేపట్టారని డాటా ఎంట్రీ లో ఎటువంటి తప్పులు దొర్లకుండా చూడాలన్నారు. డాటా ఎంట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండలంలో 24 గ్రామాలలో నిర్వహించిన సర్వే వివరాలను 30 మంది ఏనుమ్యూరేటర్లు ఎంట్రీ చేస్తున్నారన్నారు. గత నాలుగు రోజులుగా డేటా ఎంట్రీ పనులు వేగవంతంగా నడుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఎండి వకీల్, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీఓ సుధాటి గోవర్ధన్, ఏపిఎం మంజుల, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, ఏ ఏ స్ఒ శ్రీవాణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీమా ఏజెంట్‌కు ఘన సన్మానం

**సూర్య-సుల్తానాబాద్**



పెద్దపల్లి జీవిత బీమా సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఏజెంట్ల సమావేశంలో రూ.లు 2,29,750/- నూతన ప్రీమియం సంస్థకు చెల్లించి అత్యంత ప్రతిభ కనబరిచిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన జీవిత భీమా సంస్థ ఏజెంట్ అమిరిశెట్టి తిరుపతిని బ్రాంచ్ మేనేజర్ బి.ప్రేమ్ సాగర్ రెడ్డి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ డి అచ్యుతరావు, డెవలప్మెంట్ ఆఫీసర్ ఓ.అభిషేక్, ఏజెంట్లు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**సూర్య ఓదెల**

మండలంలోని పలు గ్రామాల్లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొలనూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ రాజకీయ,ఆర్థిక,సామాజిక న్యాయం అందరికీ అందాలనే లక్ష్యంతో అంబేద్కర్ తో పాటు పలువురు మేధావులు రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ప్రజలకు అందించారని వారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దొడ్ల శంకర్, సాత్తూరి రాజేశం, అనిల్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులబ్ కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్టీయూ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సులబ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బుధవారం కొత్తగూడెంలో హెడ్ ఆఫీస్ ముందు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షుడు డి.బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న, రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వర్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, జాఫర్, సంజీవ్, తదితరులతో పాటు 150 మంది సులభ్ కార్మికులు పాల్గొన్నారు.

## యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

**- ఏపీఏ జిఎం కొప్పుల**

**సూర్య, సెంటినరీ కాలనీ**




యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జిసిఎల్ 215కు చెందిన ఎఫ్ బి ఎల్ (డీజిల్) యంత్రాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వరరావు, మేనేజర్ కోరెం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, అధికారులు బాలరాజు, వేణు కుమార్, రవిచంద్ర, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ఫిట్ కార్యదర్శులు ఇ.గంగాధర్, మందల కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో ఏడవ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఏడవ తరగతి చదువుతున్న ఎన్. ఇంద్ర ప్రియదర్శిని ఆర్. అర్చన కే నరేన్ కార్తికేయ రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 14 హాకీ పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి SGF అండర్ 14 ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరఫున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ వ్యాయామ ఉపాధ్యాయుడు బైకని కొమరయ్య ఎం. సంజీవరావు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

## కేఏ పాల్ వేసిన పిల్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారతదేశ చట్టసభలకు జరిగే ఎన్నికలు బ్యాలెట్ ఓటింగ్ ద్వారా జరగాలని సుప్రీంకోర్టులో డాక్టర్ కే ఏ పాల్ వేసిన పిల్ ను కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పి.బి.వరాలే తీర్పు ఇచ్చారని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ కావాలని డాక్టర్ కె.ఎ పాల్ వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ ను విచారించిన న్యాయస్థానం, ఎన్నికలలో ఓటమి చెందిన వారు తప్పు పట్టడం మంచిది కాదని, ఎన్నికలలో గెలిచినప్పుడు ఉండని ఫిర్యాదులు, ఓడిపోతే మాత్రం ఈవిఎంలను ప్రశ్నించడం మంచిది కాదని తెలిపిందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో
## మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో భక్తి శ్రద్ధలతో స్వామివారికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరి మీద ఉండాలని, ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, ఆశీస్సులతో రాష్ట్రంలో మరియు నియోజకవర్గంలో రైతులు పాడి పంటలతో సుఖంగా ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహ యాగ వైభవం కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీ సిబ్బందికి ఘన సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండల కేంద్రమైన కాల్వ శ్రీరాంపూర్ గ్రామ పంచాయతీలో పంపు ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్‌ను ఉత్తమ గ్రామ పంచాయతీ సిబ్బందిగా గుర్తించి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీఓ సుధాటి గోవర్ధన్ శాలువాతో ఘనంగా సన్మానించారు. నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న లక్ష్మణ్ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. నా పనిని గుర్తించి నాకు సన్మానం చేసిన విషయాన్ని నేను ఎప్పటికీ మరిచిపోనని, ఈ సందర్భంగా అధికారులకు, తోటి సిబ్బందికి లక్ష్మణ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పూసాలలో స్వచ్ఛ భారత్

**సూర్య-సుల్తానాబాద్**



క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పరిధిలోని పూసాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్మశాన వాటికను శుభ్రం చేసారు. లయన్స్ క్లబ్ భాధ్యుడు ఎర్రబెల్లి సుధీర్ రావు సహకారంతో జేసిబి మిషన్ తో పిచ్చి మొక్కలను, తుంగలను శుభ్రం చేసారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో స్మశాన వాటికలో వాటర్ సప్లై స్నానపు గదులు, ఇతర సౌకర్యాలను కల్పించి మొక్కలతో సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని లయన్స్ క్లబ్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వలస నీలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ భాధ్యులు జూలూరి అశోక్, పిట్టల వెంకన్న, పూసాల సాంబమూర్తి, మిట్టపల్లి ప్రవీణ్, కోడూరి సతీష్, నరేందర్, హర్ష, తమ్మనవేణి సతీష్ పాల్గొన్నారు.

## అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌ను
## మర్యాద పూర్వకంగా కలిసిన డిజిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంచిర్యాల రీజియన్ నూతన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (సెంట్రల్)గా పదవీ బాధ్యతలు స్వీకరించిన యం.డి.యూసుఫ్ చౌటుపల్లిని బుధవారం రామగుండంలోని వారి కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి శాలువాతో వారిని సన్మానిం చారు. అనంతరం రామగుండం-3 ఏరియాకు సంబంధించి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరిం చేందుకు సహకారం అందించాలని కోరారు. వారితో పాటు ఐఈడీ డిజిఎం కాలెపు చంద్రశేఖర్, సీనియర్ పర్సనల్ అధికారి పి.రాజేశం పాల్గొన్నారు.

# అధికారులుపై వాక్యానించడం కేటీఆర్ దివాలాతనానికి నిదర్శనం

## - గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చదువుకున్నోని కంటే హీనంగా మాట్లాడుతున్నాడని,సంస్కారం నేర్చుకోవాల్సిన అవసరం కేటీఆర్‌కు ఏర్పడిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ విమర్శించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అయితే కేసీఆర్ సాధించాడని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు పోవడంపై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పార్లమెంటులో కొట్లాడిన తీరు ప్రజలందరికీ తెలుసని గుర్తు చేశారు.సిరిసిల్లలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేయలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని ఇది సరికాదన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 రూపాయలకే సిలిండర్,35 వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. ఇక్కడి నేతన్నలకు బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తూ వస్తుందని, నూలు డిపో ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో పాలిస్టర్ తో పాటు కాటన్ పరిశ్రమను ఆదుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్లు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. రైతులకు ఏక మొత్తంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌కి దక్కిందని జీర్ణించుకోలేక కేటీఆర్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని, ఒకవైపు మూసింది సుందరీకరణ చేస్తుంటే మరోవైపు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని గుర్తు చేశారు.కల్లాల వద్ద రైతుల నుండి కొనుగోలు చేసిన వడ్లకు రెండు రోజుల్లోనే డబ్బులను వారి ఖాతాల్లో వేయడం జరిగిందని ఈ విషయాన్ని కేటీఆర్ గుర్తించాలని అన్నారు.ఒక ఐఏఎస్ అధికారిని పట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరిస్తున్నాడని అనడం కేటీఆర్ దివాలా తనానికి నిదర్శమని అన్నారు. గతంలో అధికారులను అడ్డుపెట్టుకొని టిఆర్ఎస్ నాయకులు రాజ్యమేలారని ప్రస్తుతం ప్రజాపాలన కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైనా కేటీఆర్ తన ప్రవర్తనను మార్చుకొని హుందాగా వ్యవహరించాలని నాగుల సత్యనారాయణ గౌడ్ హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మహిళా జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బంజేరు గ్రామంలో లబ్ధిదారులు అయినటువంటి బట్టు సునీత 7000 రూపాయల విలువగల చెక్కు మోహన్ 18,500 విలువగల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పార్లపల్లి దేవయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు విష్ణు, మాజీ ఉప సర్పంచ్ రఫీ, మాజీ వార్డు మెంబర్స్ అశోక్, రవి ,గ్రామ పెద్దలు లచ్చిరాం, హరిలాల్, తిరుపతి, ప్యాట్ల రవి, పర్లపల్లి ఎల్లయ్య, రమేష్, బట్టు రాజు, విజయ్, నాయకులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన ధర్మారం గ్రామానికి చెందిన వెంగలి వెంకటేశ్వర్లు గౌడ్ ను బుధవారం మాజీ ఎంపిపి ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్ పూల బొకే అందజేసి శాలువా కప్పి సన్మానిం చారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ జవ్వాజి దేవయ్య గౌడ్, అన్నబో యిన దిలీప్, వెలిశాల కిష్టస్వామి పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త అత్యుత్తమ 101 ప్రదర్శనలో ఇల్లంతకుంట హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

**సూర్య. ఇల్లంతకుంట**




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుండి ప్రజలు, విద్యార్థిని, విద్యార్థుల నుండి నూతన ఆవిష్కరణల కొరకై ప్రతిష్టా త్మకంగా స్థాపించిన తెలంగాణ ఇన్నో వేషన్ సెల్(టిజిఐసి) ఆధ్వర్యంలో అనేక నూతన ఆవిష్కరణలు చేపట్టగా 2018 నుండి ఇప్పటివరకు ఆవిష్కరిం చబడిన అనేక ఆవిష్కరణలో అత్యుత్తమ 101 ప్రదర్శనకు ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మహేష్ చంద్ర ఆధ్వర్యంలో 9 వ తరగతి చదువుతున్న సహస్ర అనే విద్యార్థిని తయారు చేసిన వృద్ధులకు, వ్యాధి గ్రస్థులకు ఉపయోగపడే సాధనం అను ఆవిష్కరణ చేసేందుకు ఎంపిక కావడం జరిగిందని ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రమణారెడ్డి, మధుసూదన్ రావు, మంజుల, ప్రదీప్ రెడ్డి, లత, అనిల్ కుమార్, సునీత, పుష్పలత, కవిత, స్వప్న, సంపత్ రావు, సరిత, సత్తయ్య, ఫయాజ్ అహ్మద్ మరియు సుజాత దేవి తదితరులు అభినందించారు.

## ఈజీఎస్ సామాజిక తనిఖీపై సమన్వయ సమావేశం

**సూర్య బోయినపల్లి**



తేదీ 01/04/2023 నుండి 31/03/2024 వరకు 4.58 కోట్ల పనులకు సంభందించిన 15వ విడత సామాజిక తనిఖీ నిమిత్తము సోషల్ అడిట్ సమన్వయ సమావేశం బోయినపల్లి మండల కార్యాలయలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంనకు మండల స్పెషల్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఎంపీడీఓ జయశీల, ఎస్ఆర్పి భగవంత రావ్, ఈజీఎస్ ఏపీవో సబిత, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, డి ఆర్ పి లు, వి ఆర్ పి లు పాల్గొన్నారు.

## మీరు మంచోళ్ళు కాదనే ప్రజలు మార్పు కోరుకున్నారు

**సూర్య తంగళ్లపల్లి**




మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నాడు కేటీఆర్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు బాగుపడుతుంటే ప్రజలపై అధికారులపై అక్కసు కక్కుతున్నాడు,కనీసం జ్ఞానం లేకుండా బాధ్యతయుతమైన హోదాలో ఉండి ఒక ఐఏఎస్ అధికారిని తిట్టడం సిగ్గుచేటు,లగచర్లలో కలెక్టర్,అధికారులపై దాడి చేసినట్లు ఇక్కడ కూడా చేస్తామన్నట్లు కనిపిస్తుంది కేటీఆర్ మాటలు, గత పది సంవత్సరాల నుండి అధికారులందరూ మీ వద్ద పనిచేసిన వారే ఇప్పుడు సాధారణ పౌరులు కూడా వారి వారి దరఖాస్తులు తీసుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి ఇస్తున్నారు. జిల్లా కలెక్టర్ల మీద పోలీసుల మీద విరుచుకుపడడం ఆజమాయిషి చెలాయించడం సిగ్గుచేటు,మీ పరిపాలనలో ప్రజల పక్షాన కొట్లాడిన మమ్మల్ని స్టేషన్లో బంధించి కేసులు పెట్టిన చరిత్ర మీది అంటూ తెలిపారు.ఈ ప్రెస్ మీట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల భూపతి,ప్రెస్ క్లబ్ అడక్ కమిటీ కన్వీనర్ పూర్మాని లింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము,కట్కం రాజశేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కల్లేపల్లి తిరుపతిరెడ్డి,పొన్నాల పరశురాం,ఆరేపల్లి బాలు,మండల నాయకులు శ్రీకాంత్ గౌడ్,మునిగల రాజు,కొత్త రవి,ఎగుర్ల ప్రశాంత్,కోల శంకర్ తదితరులు ఉన్నారు.

## డిఈవోను సన్మానించిన పిఆర్టియు నాయకులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కెలివత్ రాము నాయక్‌ను పిఆర్టియు జగిత్యాల జిల్లా శాఖ తరుపున బుధవారం డిఈవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు, ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్న, మండల, జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసు పత్రిని ఆకస్మిఖ తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**సూర్య-కోరుట్ల**



కోరుట్ల పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డా. సంజయ్ బుధవారం ఆకస్మిఖ తనిఖీ చేశారు. ఆసుపత్రి మెడికల్‌లో రోగులకు ఇచ్చేటువంటి మాత్రలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. మాత్రలు ఎప్పుడు అందుబాటులో ఉంచాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బంది కాకుండా ఉండాలని అన్నారు.రోగుల దగ్గరికి వెళ్లి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిలు అడిగి తెలుసుకున్నారు.వైద్యులు ఎలా ట్రీట్మెంట్ చేస్తున్నారాని తెలుసుకున్నారు.వంటశాలను సందర్శించి ఎలాంటి ఆహారం అందిస్తున్నారని ఏప్పటికప్పుడు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే డయాలసిస్ సెంటర్‌ని పరిశీలించారు.

## ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసిన జిల్లా అధికారి

**సూర్య, రాయికల్**

రాయికల్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను ఎం.హెచ్.ఎన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్వహించుకోవాలని, ఎవరైనా నిబంధన అతిక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ టైం లో సమర్పించిన డాక్యుమెంటేషన్ డాక్టర్స్ సిబ్బంది అందించిన వివరాల ప్రకారం అందుబాటులో ఉన్నారా లేదా అని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కస్తూరి సతీష్, హెచ్ఈవో సాగర్ రావు, సూపర్వైజర్ శ్రీనివాస్,శ్యామ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



ప్రముఖ పుణ్య క్షేత్రం కొండ గట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం గిరి ప్రదక్షణలో భాగంగా బొజ్జ పోచన్న ఆలయ వద్ద కొండగట్టు చుట్టూ చదును చేయడానికి బుధవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆలయ భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ జెడ్పిటిసి దారం ఆది రెడ్డి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి, తాళ్ల హరినాథ్ ఆలయ అధికారులుపాల్గొన్నారు

## మెడికవర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలం లోని ఉండేడ గ్రామం లో కరీంనగర్ మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులు అధిక సంఖ్య లో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు బిపి, షుగర్, చాతి నొప్పి, గుండె సంబం ధిత టెస్టులు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మందకిషోర్, సిబ్బంది స్నేహ, శిరీష, సోనీ, సురేష్, పాల్గొన్నారు.

## ఫెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేసిన వ్యవసాయాధికారి

**సూర్య-కథలాపూర్**



మండలంలోని సిరికొండ, భూషణ్ రావుపేట గ్రామా ల్లో బుధవారం వ్యవసాయా ధికారి యోగిత ఫెస్టిసైడ్ దుకాణాలను తనిఖీ చేశారు. భూషణ్ రావు పేట గ్రామంలో దుర్గ ఫర్టి లైజర్ మందుల యొక్క స్టాక్ లిస్ట్, ధరల పట్టికల వివరాలను తెలిపే బోర్డును ఎర్పాటు చేయాలని యజమానికి సూచించారు. అదేవిధంగా సిరికొండలోని రాజేశ్వర ఫర్టిలైజర్ డీలర్ ఫెర్టిసైడ్, బిల్ బుక్‌ల వివరాలు నమోదు చేయడం లేదని మండలిస్తు వెంటనే రిజిస్టర్, బిల్ బుక్ మెయింటైన్ చేయాలని అన్నారు. మందులను కొనుగోలు చేసిన రైతులకు రశీదు ఇవ్వాలని, రెట్కుతులు మందులను కోనుగోలు చేసిన వెంటనే రశీదు ఇవ్వాలని డీలర్లను అడిగి తీసుకోవలసిన భాధ్యత రైతులపై ఉందని అన్నారు.

# సిపిఎం పార్టీ మహాసభలను జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో బుధవారం మాతంగి శంకర్ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల విస్తృత స్థాయి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఈనెల 29, 30తేదీలలో జరిగే సిపిఎం పార్టీ పదవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ పిలుపునిచ్చారు. నిత్యం కార్మిక కర్షకుల సమస్యల సాధన కోసం పోరాడుతున్న సిపిఎం పార్టీ మహాసభలలో వేలాదిగా కార్మిక కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు 29వ తేదీన కరీంనగర్ లోని ఎన్టీఆర్ చౌరస్తా నుండి ముకుందలాలు మిశ్రా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని అనంతరం రెండు రోజుల పాటు పార్టీ జిల్లా మహాసభలు జరుగుతున్నాయి. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా చేసిన పోరాటాలను ఉద్యమాలను సమీక్ష చేసి భవిష్యత్తులో చేయబోయే పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కార్మికులకు కార్మికులకు కూలి భరోసా, అందరికీ విద్య, వైద్యం, ఉపాధి కల్పన కోసం ప్రభుత్వాలు విధానంలో మార్పులు తీసుకురావడం కోసం ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉన్నది. అందుకే సిపిఎం కార్మికుల కర్షకుల విద్యార్థి యువజన మహిళను కలుపుకొని జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేయబోయే పోరాటాలని ఈ మహాసభలలో రూపకల్పన చేస్తున్నామని అందు కోసమే వేలాదిగా ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రజాసంఘాల మండల సమన్వయ కమిటీ కన్వీనర్గా మాతంగి శంకర్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాతంగి శంకర్ మాట్లాడుతూ మండలంలో వివిధ రంగాలలో తరగతులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలు చేస్తామని అన్నారు పేద బడుగు బలహీన వర్గాల ఐక్యత సాధించడమే ఈ ప్రజాసంఘాల సమన్వ య కమిటీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మండల నాయకులు అడిచర్ల వెంకటేష్, ఇజ్జగిరి తిరుపతి, పైడిపల్లి సంపత్, పైడిపల్లి నరసయ్య, దుండి హనుమంతు, మీస సంపత్, వేనంకకుమార్, పైడిపల్లి రాజు, అంజయ్య, కోతి నాగరాజు, తోడి స్వామి, కీసర సంపత్, చిలుకూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

---

## తండ్రినే బ్లాక్ మెయిల్ చేసి

# బిల్లా రంగ సమితి (బీఆర్ఎస్)గా మార్చిన నీచుడివి నువ్వు

### - కాంగ్రెస్ పై పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం
### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తండ్రి కెసిఆర్ని గజ్వేల్ ఫామ్ హౌస్లో బ్లాక్ మెయిల్ చేసి టీఆర్ఎస్ను (బిల్లా రంగ సమితి) బీఆర్ఎస్గా మార్చిన నీచుడు మాజీ మంత్రి కేటీఆర్ అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. శ్రీకృష్ణ జన్మస్థానం పోయి వచ్చిన చెల్లె ఎక్కడ తండ్రి ప్రతిపక్ష స్థానాన్ని తన్నుకు పోతుందోనని పిసలేసి పోతున్న ఎర్రి రామ్వు నువ్వు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వంపై పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే తాటతీస్తాం జాగ్రత్త కేటీఆర్ అని హెచ్చరించారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ తాను డమ్మీ క్యాండిడేట్ అయితే, నీ డైనమైట్ క్యాండిడేట్ బోయిన్పల్లి వినోద్ కుమార్ కరీంనగర్ నుంచి మూడో స్థానంలో ఎందుకు



కులబడ్డాడని నిలదీశారు. కలుషితమైన థర్డ్ క్లాస్ రామ్ (కేటీఆర్)కు మరొక సవాల్ విసిరారు. మీకు దమ్ముంటే మళ్ళీ అదే డైనమైట్ వినోద్ కుమార్ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పోటీ చేయించాలని డిమాండ్ చేశారు. అదే మూడో స్థానం నుంచి ఎగబాకుతాడా లేక జారుతాడో చూద్దాం అని సవాల్ విసిరారు. ఈ విషయంలో కేటీఆర్ వెనక్కి పోవద్దని హెచ్చరించారు. ఆరడుగుల బుల్లెట్టు బావ బిల్లా ఎక్కడ తనకు ఎక్కడ ఎసరు పెడతాడో అని కేటీఆర్ అమెరికా పర్యటన అర్ధాంతరంగా ముగించుకొనీ వచ్చి గాయ్ గాయ్ గతరగత్తర అవుతున్నారని విమర్శించారు. కోటి ఎలుకలను తిన్న జంగపిల్లి వచ్చి ఎలుకలు మంచివే వాటిని ఏమనద్దు అనే రకం కేటీఆర్ అని మండిపడ్డారు. నీ సొంత జిల్లా సిరిసిల్ల కలెక్టర్ ను వాడు వీడు అని నోటికి వచ్చినట్లు మాట్లాడే కుసంస్కారివి నువ్వా నీతులు మాట్లాడేదని మండిపడ్డారు. మీ వైఖరిని చూసే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలే గోడకేసి కొట్టారని, ఇప్పుడు అదే పాత రాగం ఎత్తితే చాకలి బండకేసి ఉతుకుతారు జాగ్రత్త.. కేటీఆర్ అని వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు.

---

# కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్ పాదయాత్ర బృందం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ నుండి శబరి మలై మహా పాదయాత్రలో భాగంగా గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో 44 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తూ కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్, వేములవాడ, జగిత్యాల్, మంచిర్యాల్, సిద్దిపేట్, మహబూబ్నగర్, మంథిని, జడ్చర్ల, రేపాక కు చెందిన 145 మంది స్వాములు గురు స్వాములతో మహా పాదయాత్రలో పాల్గొన్నరు.



మహాపాదయాత్రలో డి.సంపత్ గురుస్వామి, తిరునగర్ శ్రీకాంత్ గురు స్వామి, ముఖేష్ గురుస్వామి, కల్కి గురుస్వామి, మాధవ గురుస్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, దుర్గారెడ్డి గురుస్వామి, రవి గురుస్వామి,లడ్డు గురుస్వామి,సంతోష్ స్వామి, సుమన్ స్వామి పాల్గొన్నారు.

---

## బాల్య వివాహాల నుండి విముక్తికై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జికే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల సుభాష్ నగర్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం, బాల కార్మికుల, సైబర్ నేరాలు, వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు ఒకవేళ బాల్యవివాహాల గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు.బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగరంలోని వృద్ధుల,వికలాంగుల ఆశ్రమము, స్వాధార్ హోమ్ను సందర్శించారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో, స్వాధార్ హోమ్లో పండ్ల పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జితో పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, వృద్ధాశ్రమము, స్వాధార్ హోం సిబ్బంది పాల్గొన్నారు.

---

## కవితపై జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాగృతి సంస్థ అధ్యక్షురాలుగా, మాజీ పార్లమెంట్ సభ్యురాలిగా, ఎమ్మెల్సీగా వారికి ఉన్న బిసి ఉద్యమ అలోచన బిసిలకు జరుగుతున్న అన్యాయంపైన అణచివేత పైన రాజకీయమైన నిర్లక్ష్యపు వైఖరి మీద నేను బిసి కాకపోయినా బిసిల సమస్యలు వారి స్థితిగతులు తెలిసిన ఒక ఉద్యమ నాయకురాలిగా కవిత ముందుకు రావడాన్ని స్వాగతించాల్సింది పోయి కవిత మీద అవాకులు చవాకులు ఎవ్వరూ పేలిన మన బిసిలే చూస్తూ ఉరుకోరని యునైటెడ్ పూలే ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. కవితపై జాజుల శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## కోరా జాన్సన్ విద్యార్థుల ఎడ్యుకేషనల్ ట్రిప్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




నగరంలోని కోరా జాన్సన్ పాఠశాల విద్యార్థులు ఎడ్యుకేషనల్ టూర్లో బాగంగా కరీంనగర్ జిల్లా నుస్తులాపూర్లోని పాల కేంద్రాన్ని సందర్శించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పాల ఉత్పత్తి విదానాన్ని వాటిని శుభ్రపరిచి" వేడి చేసి " స్టోర్ చేసే విదానాన్ని అక్కడి సిబ్బంధి విద్యార్థులకి సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా పాటశాల చైర్మన్ మహిపాల్రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ వంగల సంతోష్ రెడ్డి గార్లు పాల్గొని విద్యార్థులకు చదువుతో పాటు ఇలాంటి ఎడ్యుకేషన్ పర్యటన ఎంతో ఉపయోగపడతాయని చదువుపట్ల జిజ్ఞాసను కలిగిస్తుందని పిల్లల్లో ఆలోచనా శక్తిని పరికల్పనలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.

## సమస్య పరిష్కరించాలని నిరసన

**సూర్య గన్నేరువరం**



చీములకుంటపల్లె గ్రామంలో గల రోడ్డు సమస్య పరిష్కరించాలని, గాజె అజయ్, గాజే రాములులపై ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్కు, ఆర్డీవోకు, ఎస్ఐకి ఎమ్మార్వోను కలవడం జరిగింది. కలిసిన కూడా పరిష్కారం చేయనందున దళిత కుటుంబాలు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ నిరసనను ప్రభుత్వం అధికారులు రాజకీయ నాయకులు స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భామండ్ల నరసయ్య భామండ్ల బాలయ్య భామండ్ల మొండయ్య భామండ్ల రాజయ్య భామండ్ల ఆంజనేయులు భామండ్ల దుర్గయ్య భామండ్ల నరసయ్య భామండ్ల రవీందర్ భామండ్ల రమేషు లక్ష్మణ్ తిరుపతి పోశయ్య రమేష్ మహేందర్ మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష

### - ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ భాషలన్నింటికీ సంస్కృతం మాతృభాష లాంటిదని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు అన్నారు. తెలుగు భాషా విభాగం ఆధ్వర్యంలో కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంస్కృత అధ్యయన కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షతన బుధవారం రోజున కరీంనగర్లోని స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గంద్ర లక్ష్మణరావు మాట్లాడుతూ భారతదేశంలో సంస్కృత భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, దేశానికి తలమానికంగా చెప్పే రామాయణ, మహాభారత, పురాణైతిహాసాలన్నీ సంస్కృతంలోనే ఉన్నాయన్నారు. సంస్కృతం అమృత భాష అని, భారతీయ సంస్కృతికి మూలం అని చెప్పారు.విదేశాల్లో సంస్కృత వైజ్ఞానిక గ్రంథాల అధ్యయనము పరిశోధన జరుగుతోందని, విదేశీయులు ఎందరో సంస్కృతం నేర్చుకోవడానికి మొగ్గు చూపెడుతున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ సంస్కృతాన్ని కేవలం మార్కుల కోసం కాకుండా వైజ్ఞానిక గ్రంథాలని అధ్యయనం చేయడానికి నేర్చుకోవాలన్నారు. ప్రస్తుతం నూతన విద్యా విధానంలో సంస్కృతానికి చాలా అవకాశాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు, సంస్కృత భాషాభిమానులు కళాశాలలోని సంస్కృత అధ్యయన కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో తెలుగు భాషా అధ్యక్షులు డాక్టర్ ఎం లక్ష్మణరావు, కేంద్ర శిక్షిక లెక్కల రమ, తెలుగు ఉపన్యాసకులు తిరుపతి, పరిమళ, శ్రీలత, స్వరాజ్యం లతో పాటు ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ విజయోత్సవ సభ ఏర్పాట్ల పరిశీలన

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - డిసెంబర్ 4న పెద్దపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 4న నిరుద్యోగ యువతతో పెద్దపల్లిలో జరుగనున్న విజయోత్సవ సభ పెద్ద కల్వలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కల్వల లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాన్ని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, రేపు ఉదయం స్టేజ్ ఏర్పాటు కోసం హైదరాబాద్



నుంచి బృందం వస్తుందని అన్నారు. డిసెంబర్ 4న పెద్దపెల్లి జిల్లాలో నిరుద్యోగ యువతతో విజయోత్సవ సభ జరగనుందని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ నిరుద్యోగ విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని, ఈ సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కల్వలోనే ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసినట్లు అన్నారు. జిల్లాలో ఉన్నతాధి కారులు అప్రమత్తంగా ఉంటూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %ఆ%బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

---

# ఎంఈవోలు రోజుకో పాఠశాల సందర్శించాలి

## - విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిం చి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. ఎంఈఓల కు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి నాణ్యత పాటిస్తున్నారా.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసు కోవాల న్నారు.వీలైతే విద్యార్థుల తల్లిదండ్రు లను కూడా పాఠశాలకు రప్పించి వారి సమ క్షంలో భోజనం చేయాల న్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని .. మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరిం చాలన్నారు.



విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు.విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధి, కారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధిం చేలా చర్యలు చేపట్టా లని ఎంఈఓలకు సూచి ంచారు. హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహిం చాల న్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదిం చాలని సూచించారు. డీఈఓ జనార్ధన్ రావు, వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

---

# ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలపై పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు గురువారంనాడు పలు శాఖల అధికారులతో ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు భద్రతా మరియు స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరు, కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కొరకై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖతో పాటు, ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్కో శాఖ , ఆర్ టి సి , స్మార్ట్ సిటీకి చెందిన ఎం. ఎస్. ఐ. సంస్థ ల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అదే విధంగా రోడ్డు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు శాఖల వారీగా అధికారులతో చర్చించారు.శాఖల వారీగా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంత్రించుటకు సహకరించాలని



కోరారు. కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలన్నారు. సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటిక ప్పుడు పర్యవేక్షించాలన్నారు. యూ టర్న్ ల వద్ద బ్లింకింగ్ సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాల న్నారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ తొలగి ంపు , పార్కింగ్ స్థలాల గుర్తించి కేటాయించడం , కూరగాయల, పండ్ల మార్కెట్ ను వేరే చోటుకు మార్చడం , యూటర్న్ ల ఏర్పాటు, అవస రమైన చోట్ల జీబ్రా లైన్స్ , స్టాప్ మార్కింగ్స్ ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ని కోరారు. రోడ్డు మరమ్మత్తులు , అవసరమైన చోట యూ టర్న్ ల ఏర్పాటు, అవసరమైన చోట్ల రోడ్డు మధ్యలో గల డివైడర్ ని తొలగించడం వంటి సమస్యలు పరిష్కారిం చాలని ఆర్ అండ్ బి అధికారులను కోరారు. స్థానిక బస్ స్టాండ్ ఇన్ గేట్ వద్ద గల కార్గో ఆఫీస్ వలన వాహనాలు అధిక సంఖ్యలో ఆగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నందున ఆఫీసును బస్టాండ్ ఆవరణలో రోడ్డుకి కొంత లోపల వైపు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని మరియు బస్ స్టాండ్ లో గల సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటి కప్పుడు పర్యవేక్షిం చాలని ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ లు స్వామి , మాధవి ,లచ్చి రెడ్డి డి ఈ ఈ మున్సిపల్ , బి మధు ఏఈఈ (ఆర్ అండ్ బి) , సురేష్ ఆర్ టి సి ఏటీఎం, సందీప్ స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

---

# మేడిపల్లి భూములివ్వం... తేల్చి చెప్పిన రైతులు

## -తహసీల్దార్‌ను వెనుకకు పంపిన రైతులు

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధి మేడిపల్లి శివారు లో పట్టా భూములు ఇవ్వలేమని రైతులు తేల్చి చెప్పారు. రైతుల భూములు సర్వే చేయడానికి బుధవారం రామగిరి మండల తహసీల్దార్ బొర్కారి రామచందర్ రావు తన సిబ్బందితో రాగా రైతులు వెనుకకు పంపించారు. మేడిపల్లి శివారులో 178.22 ఎకరాల పట్టా/ అసైన్ ల్యాండ్ ను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కట్టబెట్టడానికి అధికారులు నిర్ణయించారు. ఈ క్రమంలో రైతుల భూముల సర్వే నెంబర్ల వారీగా తీసుకుంటున్నట్లు గ్రామ పంచాయతీ వద్ద బోర్డు లో అంటించారు. దీంతో పాటు వాట్సప్ గ్రూపులలో వైరల్ చేశారు. ఈ విషయంపై రైతులందరూ సర్వేను అడ్డుకోవడానికి మేడిపల్లి శివారులో బైఠాయించారు. సర్వేకు తహసీల్దార్ రాగానే ఆయనను అడ్డుకొని తాము భూములు ఇవ్వలేమని తేల్చి చెప్పారు. ఇప్పటికే ఈ



ప్రాంతంలో సుమారు 200 ఎకరాలు అప్పట్లో ప్రభుత్వం లాక్కుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేది ఏది లేక తహసీల్దార్ వెనుతిరిగి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

---

# అక్రమంగా భూమి తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకుని ఇతరులకు అమ్మిన వ్యక్తి అరెస్టు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తప్పుడు పత్రాలతో, తప్పుడు వ్యక్తులతో అక్రమంగా భూమి తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకుని ఇతరులకు అమ్మిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసినారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన సామిండ్ల పద్మ ప్రియ అనునామెకు బొమ్మకల్ గ్రామ శివారులో 6 గంటల స్థలం ఉండగా, ఆమె చనిపోయిన అనంతరం తప్పుడు ఓటర్ ఐడి కార్డుతో గుర్తు తెలియని మహిళను సామిండ్ల పద్మప్రియ గా చూపిస్తూ ఆరు గంటల భూమిని తన పేరిట చేసుకుని, ఆ తర్వాత ఇతరులకు అమ్మిన కరీంనగర్ లోని మారుతి నగర్ కు చెందిన పుట్టపాక శ్రీనివాస్ అనునతడిని కరీంనగర్ రూరల్ పోలీసు వారు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనైనదని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరీంనగర్ రూరల్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న బిత్తిరి సత్తి

**సూర్య ధర్మపురి**



ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రముఖ కమేడియన్, టివి యాంకర్ బిత్తిరి సత్తి బుధ వారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థానం పక్షాన ఆలయ ఇఓ సంకటాల శ్రీనివాస్ స్వామివారి ప్రసాదం, చిత్రపటాన్ని అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సూపరింటెండెంట్ కిరణ్, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు , రమణయ్య, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.





# కంపు కొడుతున్న డ్రైనేజ్

## - ఊరు బయటకి వెళ్లాల్సిన మోరి నీళ్లు ఇండ్లలోకి

**సూర్య, వీణవంక**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వం అవగాహన కల్పిస్తున్న దానికి సంబంధించిన చర్యలు అధికారులు చేపట్టకపోవడం లేదనే సంఘటన గ్రామాల్లో చక్కగా కనిపిస్తుంది. చుట్టూ పరిసరాల పరిశుభ్రత చక్కగా ఉంటేనే సీజనల్ వ్యాధులు దరిచేరవని ప్రభుత్వం ప్రతిసారి చెబుతున్న దానికి సంబంధించిన చర్యలు ఎక్కడ కనబడడం లేదు. ఇలాంటి సంఘటనే వీణవంక మండలం బేతిగల్ గ్రామ చర్చి కాలనీలో మోరి ఇండ్ల వరకే కట్టడంతో ఇంటి ముందుకి మురికి నీళ్లు వస్తున్నాయి. కాగా చుట్టు పక్కల ఉన్న ఇండ్లల్లో దోమలు చేరి రోగాల పాలు అవుతున్నారు. మురికి నీళ్లలో పిచ్చి మొక్కలు పెరిగి కంపు వాసన వస్తుందని కాలనీ వాసులు అంటున్నా అధికారులు స్పందించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వెంటనే అధికారులు స్పందించి మోరి నీళ్లు ఇండ్లల్లోకి రాకుండా ఊరు బయటకు వెళ్లే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జ్యోతిబాఫూలే మైదానం ఆర్టీసీ బస్టాప్ టీస్టాల్ వెనుక వైపున గుర్తు తెలియని 50 నుంచి 60 సంవత్సరాల వ్యక్తి మరణించాడని రెండో టౌన్ పోలీసులు తెలిపారు. మృతుడు మద్యం అతిగా సేవించి తూలుతూ వచ్చి ఆర్టీసీ బస్టాప్ వద్ద పడి పోయాడని స్థానికులు



సమాచారం అందించి నట్లు తెలిపారు. మృతుడిని గుర్తించిన వారు రెండో టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచామని తెలిపారు.ఎవరికైన ఈ వ్యక్తి ఆచూకి తెలిసినచో ఈ క్రింది ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేయగలరని కోరారు. సిఐ -8712670762,2టౌన్ స్టేషన్ నెంబర్ 8331940593.

# విద్యార్థుల భవిష్యత్‌కు పనిచేస్తున్న క్రిసెంట్ పాఠశాలలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు క్రిసెంట్ పాఠశాలలు ఎంతో పనిచేస్తున్నాయని క్రిసెంట్ పాఠశాల సీఈవో తహబిల్లాల్ సయ్యద్, ప్రిన్సిపాల్ నజీర్‌లు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని క్రిసెంట్ పాఠశాల విద్యార్థులు ఈనెల 24న పెద్దపల్లి జూనియర్ కళాశాలలోలో జరిగిన డిస్టిక్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీల్లో కాల్వ శ్రీరాంపూర్ క్రిసెంట్ పాఠశాల విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. రన్నింగ్, జావలింగ్ త్రో పోటీల్లో



రెండు గోల్డ్ మెడల్ ఒక సిల్వర్ మెడల్‌తో పాటు కోకో, కబడ్డీ,చెస్ పోటీల్లో 11 మంది విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు పాఠశాల సీఈవో తహబిల్లాల్ సయ్యద్ తెలిపారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులు అభినందించి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాల సీఈవో తహబిల్లాల్ సయ్యద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. క్రిసెంట్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ ఒకటి సిల్వర్ మెడల్స్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీ ల్లో పాల్గొని మరిన్ని మెడల్స్ సాధించాలని ఆకాం క్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నసీర్, ఉపాధ్యాయులు జాఫర్, పిఈ టి నాజిప్, బైరి రాజ వీరు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత శ్లోక మండల స్థాయి కంఠస్థ పోటీలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం గీతా జయంతినీ పురస్కరించుకుని గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీమద్భగవద్గీత 5వ అధ్యాయ శ్లోక మండల స్థాయి కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కాకతీయ పాఠశాల,వంశీకృష్ణ పాఠశాల,గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన విద్యార్థులు శిశు స్థాయి, ప్రాథమిక స్థాయి, మద్యమిక స్థాయి, ఉన్నత స్థాయి లో పాల్గొన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు న్యాయ నిర్ణేతలు వేపూరి రాములు గౌడ్, కౌస సత్యనారాయణ, బుర్ర శంకరయ్యలు బహుమతులు ప్రధానం చేశారు.గెలుపొందిన విద్యార్థులు డిసెంబర్ 4న గోదావరిఖని లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనను న్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి రజిని శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, పి ఈ టి స్రవంతి, సంతోష్, కాసిం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సభ్యుల ఆరోపణలు అవాస్తవం

**- పందిళ్ళ ముదిరాజ్ సంఘం నాయకులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మండలంలోని పందిళ్ళ గ్రామంలో ముదిరాజ్ సంఘం సభ్యులు కొందరు సంఘంపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు పేర్కొన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామంలో సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది సంఘంలో అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేస్తూ సంఘ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. పెద్దమ్మ ఆలయం నిర్మాణం కోసం ముదిరాజ్ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు రూ 5,000 చొప్పున అందించారన్నారు. వారు పెద్దమ్మ దేవాలయానికి విరాళాలు అందించక, సహకరించకపోగా ఆలయ నిర్మాణానికి సంఘంపై అవినీతి ఆరోపణలు చేసిన కందుల రాజేశం, కందుల స్వామి, పోతరవేన స్వామి, పోతరవేన మల్లేశంలను సంఘ పరువుకు ప్రతిష్టలకు భంగం కలిగించి నందున వారి సభ్యత్వాన్ని సంఘం నుండి తొలగించినట్లు ముదిరాజ్ సంఘం నాయకులు దాసరి మల్లేష్, కందుల మల్లేష్, బండి రవితోపాటు సభ్యులు తెలిపారు.

## అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**- ఒకరి రిమాండ్**

**సూర్య.ఇల్లంతకుంట**



అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసి డ్రైవర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.బెజ్జంకి మండలంలోని గాగిలాపూర్ గ్రామం శివారులో గల వాగు నుండి ఇల్లంతకుంట మండలం లోని రేపాక గ్రామానికి అక్ర మంగా ఇసుకను తరలిస్తున్నారు. 100 డయల్ ద్వారా పిర్యాదుతో ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించినట్లు, బెజ్జంకి మండలం ముత్తన్న పేట గ్రామానికి చెందిన కనగాండ్ల రంజిత్ 26 అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న నర్మాల మాజి సర్పంచ్ ఏడబోయిన రాజు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు మానవత్వాన్ని చాటుకున్నారు. దుబ్బాక మాచారెడ్డి ప్రధాన రహదారిలో రోడ్డు ప్రమాదం లో దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామానికి చెందిన సాయి రోడ్డు ప్రమాదంలో బుధవారం రోజున గాయపడగా స్థానికులు నర్మాల సర్పంచ్ రాజుకు సమాచారం అందించడంతో హుటాహుటిన అక్కడికి చేరుకొని పోలీసులకు సమాచారం అందించి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి వెంటనే దుబ్బాక ఏరియా హాస్పిటల్‌కు క్షతగాత్రుని తరలించారు. వీరి వెంట నర్మా ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరగంటి నర్సింలు, గుండెల్లి రాజనర్సు, వల్లెపు అనిల్, గోగుల రాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సీనియర్ పాత్రికేయుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే "రసమయి" పరామర్శ

**సూర్య.ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల పిఆర్టియూ అధ్యక్షుడు తూంకుంట మోహన్ రెడ్డి, మండల సీనియర్ పాత్రికేయుడు, ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తూంకుంట శ్రీనివాస్ రెడ్డిల సోదరుడు తూంకుంట దుర్గారెడ్డి గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు రాజన్న సిరిసిల్లా జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మేన్ సిద్ధం వేణు,బియర్ ఎస్ పార్టీ ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,మహిపాల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటి చైర్మేన్,వేణు రావు,ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్,మండల సర్పంచ్ ల ఫోరమ్ మాజీ ఉపాధ్యక్షుడు & అనంతారం గ్రామ మాజి సర్పంచ్ బొల్లం వెంకటేశం,మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు సాధుల్,మాజీ కోప్షన్ సభ్యులు ఎండి సలీం,బియర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఘు,నాయకులు సత్తిరెడ్డి,బాస్కర్ పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లకు పెన్షన్ ఇవ్వాలి

**- కడారి రాములు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రిటైర్డ్ అయిన అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు ఆసరా పెన్షన్లు ఇవ్వాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కడారి రాములు అజ్జ వేణులు కోరారు. సిరిసిల్ల ఏఐటీయూసీ కార్మిక భవన్ ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిటైర్ అయిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు బోన్ టెస్ట్ చేసి ఏజ్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరి గిందని, రిటైర్ మెంట్ బెనిఫిట్‌ను, విధుల్లోకి తీసు కోవడం లేదని, వెంటనే టెస్ట్ రిపోర్ట్‌ల ఆధారంగా ఆయాలకు, టీచర్లకు న్యాయం చేయాలని అన్నా రు. రిటైర్ అయిన టీచర్‌కు 2 లక్షలు,ఆయాకు 1లక్ష చెల్లించి, ప్రతి నెల 2 వేల రూపాయల ఆసరా పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మీసం లక్ష్మణ్, జక్కుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పాలిట శాపంగా మారిన మధ్యాహ్న భోజనం

**- మధ్యాహ్న భోజన నిర్వహణపై విచారణ**

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గల జడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలుపై వచ్చిన ఫిర్యాదుపై బుధవారం జమ్మికుంట ఎంపీడీవో భీమేష్ ఏపిఎం తో కలిసి పాఠశాలలో విచారణ చేపట్టారు. విచారణలో వచ్చిన అంశాలపై నిర్వాహకురాలు ఆరోగ్యం సరిగా లేనందున ఒక్క రోజు వాళ్ళ కుటుంబ సభ్యులచే వంట చేయించడం జరిగిందని, ఇటువంటి తప్పిదం జరగకుండా చూస్తామని మధ్యాహ్న భోజనం నిర్వాహకురాలు తెలిపినట్లు తెలిపారు. వారం రోజులు గ్రామ సంఘంచే ప్రతి రోజు పిల్లలకు వండిచే ఆహారాన్ని చెక్ చేయమని చెప్పడం జరిగింది. ఏ విధమైన లోపాలు ఉన్న వెంటనే గ్రామ సంఘంచే మరొక గ్రూప్ నీ ప్రతిపాదించి మధ్యాహ్న భోజన పనిని అప్పగించవలసినదిగా గ్రామ సంఘం నకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయితీ ప్రత్యేక అధికారి, పంచాయితీ సెక్రటరీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివోఏ పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య గంగాధర**



మానస్ యూనిదాస్ స్వచ్ఛంద సంస్థ సేవలను గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాజా మాజీ సర్పంచ్ జోగు లక్ష్మిరాజం (సాగర్)కోరారు.పాతిమనగర్ అడోరేషన్ సంస్థ వారు కాచిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చేతిపంపు,మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని బుధవారం స్పెయిన్ దేశ యునిదాస్ ప్రతినిధులు రోషియో, ఆల్బర్ట్‌లు సందర్శించిన్నట్లు తెలిపారు.మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం బతుకమ్మ ఆటలలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఎవరికి సహాయం అవసరం పడుతుందో వారికి మానస్ యునీదాస్ సంస్థ సహాయం అందిస్తుందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు మహిళలకు పిల్లలకు సహాయం అందించి అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు మహిళలకు కష్టపడి ఎదగడానికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొదించి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకరిస్తుందని అన్నారు. మా సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంస్థ డైరెక్టర్ అనీష్, ప్రీత కోఆర్డినేటర్ దీప్తి.సంస్థ ప్రతినిధులు వెలంకిని మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, స్రవంతి, రమేష్, మౌనిక, జమున తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ముస్తాబవుతున్న హుజురాబాద్ గ్రౌండ్

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 29 నుండి డిసెంబర్ ఒకటి వరకు జరిగే రాష్ట్రస్థాయి హాకీ క్రీడా పోటీల కోసం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం సిద్ధమవుతుంది. అండర్-14 వయసు కలిగిన బాల, బాలికలకు రాష్ట్రస్థాయి హాకీ పోటీలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉన్న రెండు హాకీ మైదానాలను ఎస్జిఎఫ్ కార్యదర్శిలు, అధికారులు గత మూడు రోజులుగా చదును చేసి ప్రతిరోజు ట్రాక్టర్ తో నీటిని చల్లిస్తున్నారు. రాష్ట్రస్థాయి హాకీ పోటీల కోసం సుమారు 40 టీములు వచ్చే అవకాశం ఉండడంతో దానికి తగ్గ ఏర్పాట్లను వారు చేస్తున్నారు. కాగా బుధవారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, జిల్లా హాకీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, కబడ్డీ క్లబ్ బాధ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ హాకీ క్రీడాకారుడు చింత శ్రీనివాస్, హుజురాబాద్ ఎస్జీఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య, పీఈటీలు వేముల రవి కుమార్, కొన్ని రాజిరెడ్డి, మధు, సీనియర్ హాకీ క్రీడాకారుడు రమేష్, తునికి నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు తదితరులు మైదానంని పరిశీలించి క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఏం చర్యలు తీసుకోవాలో చర్చించారు. మూడు రోజుల పాటు క్రీడాకారులకు వసతి తో పాటు భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు ఎస్జిఎఫ్ కార్యదర్శి సారయ్య తెలిపారు.

# అత్యాధునిక టెక్నాలజీ సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకోవడం చాలా సులభం

**- కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య**

**- సిఈఐఆర్ ద్వారా1206 మంది బాధితులకు మొబైల్ ఫోన్‌ల అప్పగింత**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దొంగిలించబడిన లేదా పోయిన మొబైల్‌ని తిరిగి పొందడానికి సిఈఐఆర్ అప్లికేషన్ ఎంతో దోహదపడుతుందని కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ దొంగిలించబడిన లేదా పోయిన మొబైల్ వెతికి పెట్టడానికి నూతనంగా ప్రవేశ పెట్టిన ఈ CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER ) అనే అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా మొబైల్ ఫోన్ లను వెతికి పట్టుకోవడానికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. మొబైల్ ఫోన్ పోతే సంబదిత పోలీస్ స్టేషన్ లో లేదా మీ సేవ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు సిఈఐఆర్ నందు అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా IMEI నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. సిఈఐఆర్ అప్లికేషన్ గురించి పోలీసు అధికారులు సిబ్బంది గ్రామాల్లో పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు

**CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER) పనిచేసే విధానం:**

టెలికాం మంత్రిత్వ శాఖా ఆద్వర్యంలో CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ప్రవేశపెట్టింది. ఇందుకోసం www.ceir.gov.in వెబ్ సైట్ లో లాగిన్ కావాలి. అందులో రెక్వెస్ట్ ఫర్ బ్లాకింగ్ లాస్ట్/స్టోలెన్ మొబైల్ లింక్ కనబడుతుంది. దానిపై క్లిక్ చేయాలి పోయిన ఫోన్‌లోని నంబర్లు, ఐఎంఇఐ నంబర్లు, కంపెనీ పేరు, మోడల్, కొన్న




బిల్లు అప్లోడ్ చేయాలి. మొబైల్ ఏ రోజు ఎక్కడ పోయింది, రాష్ట్రం, జిల్లా, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వివరాలు నమోదు చేయాలి. చివరగా వినియోగదారుడి పేరు, చిరునామా, గుర్తింపు కార్డు, ఈ-మెయిల్ ఐడి, ఓటిపి (OTP) కోసం మరో ఫోన్ నెంబర్ ఇవ్వాలి. ఇదంతా పూర్తయిన తర్వాత ఒక ఐడి నెంబర్ వస్తుంది సంబంధిత ఐడి ద్వారా కోల్పోయిన మొబైల్ ఫోన్ స్టేటస్ తెలుసుకోవచ్చు. మొబైల్ ఏ కంపెనీ అయినా సీఈఐఆర్ విధానం ద్వారా ఫోన్ పని చేయకుండా చేస్తుంది. ఫోన్ దొరికిన తర్వాత వినియోగదారుడు అదే వెబ్సైట్లోకి వెళ్లి ఆన్ బ్లాక్/ఫౌండ్ మొబైల్ అనే లింక్ పై క్లిక్ చేయాలి. ఐడి నమోదు చేయగానే ఫోన్ అన్ బ్లాక్ అవుతుంది. ఫోన్ పోయిన వెంటనే తమ పరిధిలోని పోలీసులకు సమాచారం అందించాలని CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER) సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ అప్లికేషన్లో సమాచారం నమోదు చేస్తే పోయిన మొబైల్ ఫోన్ త్వరగా దొరకడానికి అవకాశం ఉంటుందని మొబైల్ ని కోల్పోయిన బాధితులు ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

**- 162 మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధితులకు అప్పగించిన కరీంనగర్ సైబర్ క్రైమ్ సెల్ పోలీసులు**

CEIR (central equipment identity Register)విధానం ఉపయోగించి పోగొట్టుకున్న 162 మొబైల్ ఫోన్‌లను గుర్తించి, బాధితులకు బుధవారంనాడు అప్పగించామని కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొబైల్ ఫోన్ లలో గత సంవత్సరం నుండి ఈ నెల వరకు కోల్పోయిన మొబైల్ ఫోన్ లు ఉండడం గమనార్హం అన్నారు. CEIR ఆధునిక సాంకేతిక వినియోగం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లు గుర్తించడం గతంలో కంటే సులభతరం అవడమే కాకుండా మంచి ఫలితాలను అందిస్తున్నదన్నారు. 2023 ఏప్రిల్ నెలలో CEIR విధానాన్ని వాడుకలో తీసుకురావడం జరిగిందని, ఇట్టి విధానాన్ని ఉపయోగించి ఇప్పటివరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా పోగొట్టుకున్న 1206 మంది మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధ్యులకు అప్పంగించటం జరిగిందని ఏసీపీ కాశయ్య తెలిపారు. సెల్‌ఫోన్‌లను కని పెట్టేందుకు కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందిని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అభినందించారు. ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ సెల్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సంస్కారం నేర్చుకో కేటీఆర్

**- కటుకం మృత్యుంజయం**

**సూర్య సిరిసిల్ల టౌన్**



పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి పాపాల చిట్టాను కరపత్రం రూపంలో ముదిరించి పంపిణీ చేస్తామని పిసిసి అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కటకం మృత్యుంజయం మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేటీఆర్ తొమ్మిదో ప్యాకేజీ పనులు ఎందుకు పూర్తి చేయలేదని,మల్కపేట రిజర్వాయర్ ఎందుకు నింపలేదని,ముంపు గ్రామాల వారికి సహాయం చేయలేదని ప్రశ్నించారు. కేటీఆర్ సిరిసిల్లకు చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. కేటీఆర్ చరిత్ర అందరికీ తెలుసని త్వరలో మీ అవినీతి పాపాలను కరపత్రం రూపంలో ప్రజల్లోకి తీసుకొస్తామని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ అధికార దుర్వినియోగం చేసినంతగా ఇంకెవరు చేయలేదని అన్నారు. నేతలు పర్యటిస్తే చాలు కాంగ్రెస్ కార్యకర్తలను,నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పరిపాటిగా మారిందని గుర్తు చేశారు. రెచ్చగొట్టే మాటలు కేటీఆర్ మానుకోవాలని రాష్ట్రంలో ఎక్కడ జరగనీ అవినీతి కేటీఆర్ హయంలో జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క సంవత్సరంలో జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ 10 సంవత్సరాల్లో జరగలేదని అన్నారు. త్వరలోనే తొమ్మిదో ప్యాకేజీ పూర్తి చేయించి ప్రారంభిస్తామని తెలిపారు. ఆపేర ల్ పార్క్ ప్రారంభిస్తామని,పదేళ్ళు మీతో కానీ నూలు డిపో ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. కెసిఆర్ కుటుంబ సభ్యుల మధ్య ఆధిపత్య పోరు కోసం కేటీఆర్ పాదయాత్ర చేస్తున్నాడని కటకం మృత్యుంజయ ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య,వైద్య శివప్రసాద్,కల్లూరి చందన, కమలాకర్,బోప్ప దేవయ్య,ఆడెపు ప్రభాకర్,నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు తరలిన ఉద్యమకారులు

**సూర్య ఓదెల**



గురువారం రోజు ఉద్యమకారులు కరీంనగర్ నుండి తలపెట్టిన ఉద్యమకారుల మహా పాదయాత్రకు జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల నుంచి, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ఉద్యమకారులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఆశతో ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు గుర్తింపు ఇస్తామని, 250 గజాలు ఇంటి స్థలం, పెన్షన్లు ఇస్తామని చెప్పడం పట్ల తమకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భాగంగా గుర్తించి ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. నూనె రాజేశం, గోవుల రాజిరెడ్డి, విజయ కుమార్, రాజు, కట్ల ప్రతాప్, కల్వల తిరుపతి, సేలం చేరాలు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

**- టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఉన్నతాధికారులను,కార్యకర్తల వాడుకున్న చరిత్ర కేటీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని,ప్రజా పాలనలో పార్టీలకు తావు లేకుండా అధికారులు నిస్వార్ధంగా సేవలందిస్తున్నారని టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ జిల్లాస్థాయి అధికారులపై అసభ్యంగా మాట్లాడిన తీరును తప్పుపట్టారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారులు కండువా వేసుకున్న కార్యకర్తల పని చేయించుకున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని దీనిని జీర్ణించుకోలేక కేటీఆర్ రేవంత్ రెడ్డిపై అసభ్య పదజాలంతో విమర్శిస్తున్నా డని ఆరోపించారు. సిరిసిల్లకు నూలు డిపో తెలీదుగానీ వేములవాడలో ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడం సిగ్గుచేటు అన్నారు. 10 సంవత్సరాల టిఆర్ఎస్ పాలల్లో ఇక్కడి రైతులు, కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో రైతులు,చేనేత కార్మికులు సుభిక్షంగా ఉన్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సంగీతం శ్రీనివాస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, వెంగళ అశోక్,ఎండి హైమద్ ఖాన్,చిందం శ్రీనివాస్, ఆకెని సతీష్,షేక్ రియాజ్,నడిమెట్ల శంకర్, అన్నల్దాస్ భాను తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య ధర్మారం ౦**



పెద్దపెల్లి జిల్లాకేంద్రంలో శుక్రవారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రచూరి శ్రీధర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 29 న రాష్ట్రా వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యమన్ని విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను ఉద్యమ వీరుడు కేసీఆర్ పోరాట స్పూర్తిని గుర్తుకు చేసుకుంటూ ఈనెల 29 న పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ధర్మారం మండలం నుండి నాయకులు,కార్యకర్తలు,మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల వాంకిడి గురుకుల పాఠశాలలో చదివే గిరిజన విద్యార్థిని శైలజ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూసుకూరి జితేందర్ రావు, గుర్రం మోహన్ రెడ్డి, మిట్ట తిరుపతి,తుమ్మల రాంబాబు,రఫీ,ఆవుల లత, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్**

**సూర్య-సుల్తానాబాద్**



యువత గ్రంథాలయాలను వినియోగించుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. మండలం లోని గర్రేపల్లి గ్రామ పంచాయతీ గ్రంథాలయాన్ని బుధవారం అన్నయ్య గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించబడుతున్న పోటీ పరీక్షలకు హాజరయ్యే యువత కోసం అవసరమైన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని తెలి పారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత, విద్యార్థులు, గ్రామ ప్రజలు గ్రంథాలయాన్ని వినియోగించుకొని, సామాజిక సేవా కార్యక్రమాలు చేప ట్టాలని అన్నారు. గర్రెపల్లి లో గ్రంథాలయం కొరకు పక్కా భవన నిర్మా ణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాస్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ జానీ, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరాజు పల్లి లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

## - 150 మందికి శస్త్ర చికిత్స కై తరలింపు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్, శంకర కంటి ఆస్పత్రి ల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో సుమారు 600 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులు ఉచితంగా అందజేశారు. కంటిలో శుక్లాలు కలిగి ఉన్న చిన్న చిన్న కురుపులు, గడ్డలు కలిగి ఉన్న వారికి, శస్త్ర చికిత్స అవసరమైన వారిని 150 మందిని ఎంపిక చేసి వారందరిని రెండు ప్రత్యేక బస్సులు



ఏర్పాటు చేసి హైదరాబాద్ లో కంటి ఆసుపత్రికి తరలించారు. జయన్న ఫౌండేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గుడిపాటి సరిత వాహనాల ముందు కొబ్బరికాయ కొట్టి వాహన ర్యాలీని ప్రారంభించారు. వారందరికీ జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, వారికి భోజన సదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకుడు గుడిపాటి జైపాల్ రెడ్డి తెలిపారు. త్వరలో హుజురాబాద్ మండలంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే మహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని చీకటి మయమైన బతుకులలో వెలుగులు నింపుకోవాలని ఆయన కోరారు.

# సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు ప్రసాద్ అకాల మృతి తీరని లోటు

## - సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

భారత కమ్యూనిస్టు పార్టీ.సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అకాల మరణం సీపీఐ ,ప్రజా ఉద్యమ కారులకు తీరని లోటని సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు.బుధవారం రోజున ఖమ్మంలో ఉదయం వాకింగ్ చేస్తున్న పోటు ప్రసాద్ గుండె పోటు కు గురై అక్కడే మృతి చెందడం అత్యంత బాధాకరమని,సీపీఐ ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని,విద్యార్థి దశ నుంచే కమ్యునిజం వైపు అడుగులు వేసారని,నేను ఏ.ఐ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంలో ఆయనతో పాటు పనిచేసానని ఆ క్రమంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించామని, అనంతరం సీపీఐ పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తున్నాడని, నిరంతరం కార్మిక,కర్షక,ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహించాడని, కమ్యూనిస్టుల ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఉద్యమాల సమయంలో ప్రజల కోసం అనేక లాంటి దెబ్బలు తిని,కేసులపాలై జైలుకు కూడా వెళ్లిన గొప్ప నాయకుడు పోటు ప్రసాద్ అని అలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన మృతి పట్ల సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి పక్షాన తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు వెంకటస్వామి తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రణవ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి తండ్రి నల్ల పుల్లారెడ్డి ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని బుధవారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పరామర్శించి, మృతికి గల కారణాలు కుమారులు నల్ల కొండల్ రెడ్డి, నల్ల సత్యనారాయణ రెడ్డి లను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మండలంలోని శ్రీరాముల పేటలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ కాంతల శంకర్ రెడ్డి, లస్మక్కపల్లి లో మ్యాకల మల్లా రెడ్డి, నాగిడి భారతమ్మ, నర్సింగాపూర్ లో వంగల సమ్మిరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రణవ్ వెంట మండల నాయకులు, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు కామిడీ శ్రీపతి రెడ్డి, మాదాసి సునీల్, రషీద్, నల్గొండ సతీష్, ఎండి. సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, పంజాల సతీష్, పర్లపల్లి రమేష్, దాసరపు లక్ష్మణ్, మద్దుల ప్రశాంత్ పటేల్, గట్టయ్య, నాయకులు కర్ర కుమార్ రెడ్డి, పోతరవేన సతీష్, సాగర్, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

## - బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలలో అలసత్వం ప్రదర్శిస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కబ్జాకి గురవుతున్న నల్ల చెరువు

## - హైడ్రా తరహా చర్యలు గ్రామాల్లో రావాలని ప్రజల డిమాండ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన నల్ల చెరువు కబ్జాకు గురవుతున్న కూడా సంబంధిత అధికారులు స్పందించకపోవడం ఆలోచింప జేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి చెరువులను కాపాడు కుందాం.... భూగర్భ జలాలను కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉందని.... ఇటీవలే ప్రభుత్వం ప్రవేశపెట్టిన హైడ్రా తరహా పట్టణాలలో పలు కార్యక్రమాలు చేపట్టి చెరువులను కాపాడుతుంది. కానీ ఊర్లలో మాత్రం చెరువులను కబ్జా చేస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. బేతిగల్ గ్రామ నల్ల చెరువులో పలువురు ట్రాక్టర్ ల సహాయంతో దున్నుకొని కబ్జా చేసుకునే క్రమంలో సమాచారం అందుకున్న వీణవంక తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్, వారి సిబ్బంది ఆర్ఐ రవి లను సంఘటన స్థలానికి పంపి అక్రమంగా కబ్జా చేస్తున్న వారిని అడ్డుకోవడం జరిగింది. చెరువుకు సంబంధించిన ఇరిగేషన్ వారు దీనికి స్పందించి తక్షణమే చర్య తీసుకొని చెరువును కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి అక్రమ చర్యలకు అడ్డుకట్ట వేయాలంటే హైడ్రా తరహా చర్యలు గ్రామాల్లో కూడా రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# నూతన జిల్లా విద్యాశాఖాధికారి కి ఘన సన్మానం

**సూర్య,రాయికల్3**



జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కెలావత్ రాము నాయక్ కు రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ ఘనంగా శాలువాతో సత్కరించి భగవద్గీత ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కేలావత్ రాము మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కటుకం నరేందర్,చంద సత్యనారాయణ,సంద రాజేందర్, శ్రీకాంత్,సయిాద్ పాషా,శరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.




# మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ జాతీయ మాలమహానాడు తిమ్మాపూర్ మండల అధ్యక్షులు ఎలుక రాజు ఆధ్వర్యంలో బుధవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మాలల సింహగర్జన పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షులు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీన హైదరాబాద్ పేరెడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన సభకు అధిక సంఖ్యలో మాలలు రావాల్సిందిగా.మండలంలో ఉన్న మాల సోదరులందరూ మాలల సింహ గర్జన సభకు ఇంటికి తాళాలు వేసి అందరు స్వచ్ఛంద తరలిరావాల్సిందిగా కోరుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ప్రచార కార్యదర్శి తాళ్ల వెంకటేష్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎలుక అంజనేయులు, రాష్ట్ర నాయకులు గంట శ్రీనివాస్ దామెర సత్యం, ఇరుకుల్లా యాదగిరి, మండల నాయకులు ఎలుక శ్రీధర్, దొంత తిరుపతి,రొడ్డ రమేష్,పురం బాబు,బురుగు అంజయ్య, రాజు కుమార్, బొబ్బిలి అఖిల్,కిరణ్,గూడ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి శిశు మందిర్ లో ఘనంగా కుటుంబ ప్రబోధన్

**సూర్య కరీంనగర్ టౌన్**



మన దేశానికి కుటుంబ వ్యవస్థ మూలధారమని, సమాజంలో వస్తున్న వింత పోకడలను మనం గమనిస్తూ వాటి నిర్మూలనకై మనమంతా ప్రయత్నం చేయాలని, స్వదేశీ ఆలోచనలను జోడించుకొని మనమంతా దేశం కోసం, ధర్మం కోసం పాటుపడాలని అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ప్రచార విభాగ్ ప్రహరీ లింగం సుధాకర్ రెడ్డి శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ లో జరిగిన “ కుటుంబ ప్రబోధన్ “ కార్యక్రమంలో పోషకులను ఉద్దేశించి సందేశమిచ్చారు. ఎలగందుల సత్యనారాయణ శ్రీ సరస్వతీ విద్యాపీఠం పాలక మండలి సభ్యులు కార్యక్రమ ప్రస్తావన చేయగా శ్రీ బల్మూరి కరుణాకర్ రావు గారు పాఠశాల అధ్యక్షులు అధ్యక్షోపన్యాసం గావించారు.ఇట్టి కార్యక్రమంలో కరినగర్ విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, విభాగ్ శైక్షనిక్ ప్రముఖ్ కాటం రవీందర్, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సహ కార్యదర్శి కొండా గంగాధర్, సమితి సభ్యులు కొలుగూరి సదాశివరెడ్డి, రాపర్తి శ్రీనివాస్, బాలకుటీర్ నిర్వాహకులు రాజిరెడ్డి, సుమారు 500 మంది పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు సర్టిఫికేట్ ను అందుకున్న అట్ల స్వప్న

**సూర్య జగిత్యాల**



మేధో వైకల్య వ్యక్తుల సాధికారత కోసం ఏర్పాటు చేసిన జాతీయ సంస్థ లో నవంబర్ 27 బుధవారం రోజున నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఎన్ఐఈపిఐడి. ప్రిన్సిపాల్ గణేష్ చేతుల మీదుగా ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు సర్టిఫికేట్ ను పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న అందుకున్నారు.ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక విద్యలో పరిశోధన పద్ధతులు అనే అంశంపై నిరంతర పునరావాస విద్య కార్యక్రమం లో పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కాలర్ స్వప్న మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక విద్యార్థుల బంగారు భవిష్యత్తు రూపు దిద్దుకొనే విధంగా పరిశోధనలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రొఫెసర్ డాక్టర్ గజం సుధాకర్, డా అంబారి కే జి, డా ఉషా కే, డా బొరా సాయి లక్ష్మి, డా లలిత, డా సుల్తాన్ సింగ్, డా అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి చోరీ చేసిన యువతి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని నటరాజ్ చౌరస్తా సమీపంలో మంగళవారం అర్ధరాత్రి ఓ యువతి మెడికల్ షాప్ ముందు గల చెత్త బుట్టను ఎత్తుకెళ్లిన దృశ్యం సిసి కెమెరాలో రికార్డ్ అయ్యింది. అయితే దుకాణం బయట పెట్టిన చెత్త బుట్టలకు కూడా రక్షణ లేకుండా పోయిందని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఓ యువతి అర్ధరాత్రి బయట ఒంటరిగా సంచరించడమే కాకుండా దొంగతనానికి పాల్పడటం గమనార్హం. చెత్త బుట్ట స్థానంలో ఇంకా ఏదైనా విలువైన వస్తువులు దొంగిలించి ఉంటే పరిస్థితి ఏమిటని దుకాణ యజ మానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# దండుగా కదులుదాం....దీక్షా దివస్ ను సక్సెస్ చేద్దాం

## - మాజీ శాసన సభ్యుడు సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**



బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇచ్చిన పిలుపుమేరకు దండుగ నాయకులు కార్యకర్తలు కలిసి వచ్చి దీక్ష దివస్ విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. బుధవారం గంగాధర మండలం బూరుగుపల్లి బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో దీక్షా దివస్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 2009 నవంబరు 26న దీక్ష చేసేందుకు కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చారన్నారు. ఆనాడు వలస పాలకుల వివక్షపై స్వరాష్ట్రం కోసం తెలంగాణ పోరాటం చేశామని, ఇప్పుడు మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అసమర్థ పాలన చేస్తుందని విమర్శించారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరుగడం లేదని, రేవంత్‌రెడ్డి ప్రతి సభలో కేసీఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు. ఈనెల 29 న కరీంనగర్ అలుగునురులో జరిగే దీక్షా దివస్‌ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---




# సాంకేతిక పరిజ్ఞానంతో ప్రజలకు సేవలు

## - ఏసిపి శ్రీనివాస్ జీ

**సూర్య, హుజురాబాద్**

నేటి ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు పోలీస్ శాఖ మరింత సేవలను అందిస్తుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల తన కార్యాలయంలో హుజురాబాద్ పోలీస్ సర్కిల్ పరిధిలో సెల్ ఫోన్ పోగొట్టుకున్న 50 మందికి ఆయన ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు వెంటనే సిఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయకుంటే దొంగిలించిన ఫోన్లతో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే ఆస్కారం ఉంటుందని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. 50 మందికి సెల్ ఫోన్ లను అందించడం పట్ల బాధితులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల్ గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్, ఎస్ఐ లు తోట తిరుపతి, ఎన్. రాజ్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి

**సూర్య కొత్తపల్లి**



యువత సామాజిక సేవ లో బాగస్వామ్యం కావాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి మాట్లాడుతూ యువత నిరంతరం స్వామి వివేకానంద నేతాజీ సుభాష్ చంద్రబోస్ మహాత్మా గాంధీ మీ ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## - శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

## - మరిమడ్ల లో విషాద ఛాయలు

**సూర్య కోనరావుపేట**



కుటుంబ పోశణకు దేశం గాని దేశం వెళ్లి తిరిగి ఇంటికి వచ్చిన ఆ కొడుకును చూసిన తల్లిదండ్రుల్లో ఉన్న ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. మరొ కొద్ది రోజుల్లో తిరిగి గల్ఫ్ దేశం వెళ్లాల్సి ఉండగా, రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందడంతో ఆకుటుంబం శోకసం ద్రంలో మునిగింది. వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్ జిల్లా తాటిపల్లి గ్రామంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొనరావుపేట మండలం మరిమడ్ల గ్రామానికి చెందిన గజ్జల అజయ్ (24) అనే యువకుడు మృతి చెందాడు. మరిమడ్ల గ్రామానికి చెందిన గజ్జల కనకయ్య సాయ్యవ్వల చిన్నకుమారుడు గజ్జలఅజయ్ ద్విచక్ర వాహనంపై నిజామాబాద్ జిల్లా తాటిపల్లికి వెళ్లి తిరిగి మరిమడ్లకు వస్తుండగా, తాటిపల్లి వద్ద ప్రమాదశాత్తు నిలిపి ఉన్న ట్రాక్టర్ ను వేగంగా వచ్చి ఢీకొట్టాడు. దీంతో అజయ్ అక్కడికక్కడే మృతి చెందాడు. దుబాయ్ నుంచి ఇటీవల వచ్చిన అజయ్ మళ్లీ 20 రోజుల తరువాత గల్ఫ్ వెళ్లాల్సి ఉంది. కుమారుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# పోలీసుల ఔదార్యం

**సూర్య గంగాధర**

గంగాధర పోలీసులు పరితులాల బంగారు ఆభరణాల బ్యాగులు సదరు మహిళలకు అప్పగించి ఔదార్యాన్ని చాటిన సంఘటన తో పోలీసులకు అభినందన వెలువత్తాయి. ఎస్సై నరేందర్ రెడ్డి వివరాల ప్రకారంగా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీన పర్వీన్ ,వయసు: 30 సంవత్సరాలు అనే మహిళ తన తల్లితో కలిసి కరీంనగర్‌లో ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లి గ్రామంలో సాయంత్రం 6:30 గంటలకు దిగినట్లు తెలిపారు. కొంతసేపటికి బ్యాగ్ తప్పిపోయిందని గ్రహించి గంగాధర పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు తెలిపారు.వెంటనే ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్స్ రాజయ్య, కృష్ణారెడ్డిలను అప్రమత్తం చేయగా స్పందించిన సదరు పోలీసులు వేములవాడ వద్ద ఆటో రిక్షాను ట్రేస్ చేయగా, వాహనంలో బ్యాగ్ లభించిందని . బ్యాగ్‌లో 10 తులాల బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించి, అట్టి పది తులాల బంగారం బ్యాగును మహిళకు అప్పగించామని తెలిపారు. ఇట్టి బ్యాగ్ చేదన చేయడంలో హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణారెడ్డి ఐటీ సెల్ పిసి ప్రదీప్ కృషి ని ఎస్సై ప్రత్యేకంగా ప్రశంసించారు.






# జోనల్ స్థాయి నెట్ బాల్ పోటీలకు మల్యాల వాగ్దేవి స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య మల్యాల**

లక్ష్మీపూర్ లో జరిగిన జిల్లా స్థాయి నెట్బాల్ పోటీలలో మల్యాల మండలం వాగ్దేవి స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు గౌతమ్ చారి, హాసిని,సింధు ఎంపికైనట్లు కరస్పాండెంట్ పోకల నరేష్ కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను తోటి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం పుర ప్రముఖులు అభినందించారు.



# వ్యాసరచన పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన గ్రీన్ వుడ్ విద్యార్థిని

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన బద్దం యశస్విని రాణించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైంది.మండల స్థాయిలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఇట్టి పోటీల్లో పాల్గొనగా,గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన యశస్విని మెరుగైన ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయింది.ఎంపికైన విద్యార్థిని మండల విద్యాధికారి రాఘవులు,పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి, డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి అనిత,ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు అభినందించారు.

# నూతన టెక్నాలజీని అనుసరించి మేథో సంపత్తిని పెంపొందించుకోవాలి

## -పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు నూతన టెక్నాలజీని అనుసరించి మేథో సంపత్తిని పెంపొం దించుకోవాలని ప్రగతి ఉన్నత పాఠశాల కర స్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి అన్నారు. రామగిరి మండ లం కలవచర్ల గ్రామంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫెర్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ ఫెర్ నమూనాలు సైన్స్ %ಡ% టెక్నాలజీ పైన వివిధ రకాల ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఆహారం ఆరోగ్యం %ಡ%పరిశుభ్రత, రవా ణా మరియు సమాచారం, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణ, గణిత నమూనాలు %ಡ% కంప్యూటర్ రైజేషన్ థింకింగ్ పై అంశాలపై 80 రకాల ఎగ్జిబిట్స్ నమూనాలు విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సైన్స్ ఎగ్జిబి షన్ ని పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి ప్రారంభించి ఎగ్జిబిట్స్ చేసిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించి , మారుతున్న కాలా నికి అను గుణంగా నూతన టెక్నాలజీని అనుసరించి తమ మేథో సంపత్తిని పెంపొం దించుకోవాలని విద్యార్థి, విద్యార్థులకు సూచించారు . ఈ కార్య్ర కమంలో ఇంచార్జ్ రాము, సైన్స్ ఉపాధ్యాయుడు టి. సత్యనారాయణ , రవీందర్, వీర రాజు, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# బేగంపేట మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామ మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యులు బుర్ర సారయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు. గౌడ సంఘం ప్రెసిడెంట్ గా పని చేసి అందరి మన్ననలు పొందిన బుర్ర సారయ్య గౌడ్ మంచి పేరు తెచ్చుకున్నాడు. ఆయన మృతి పట్ల పలువురు బాధాకరం వ్యక్తం చేసి ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుకున్నారు.